క్లుప్తంగా

పేదలకు సొంత గూడు జగనన్న లక్ష్యం



లబ్ధిదారుడికి ఇంటి స్థలం పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: రాష్ట్రంలో సొంతిల్లులేని కుటుంబం ఉండకూడదన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణపవరం మండలం జల్లికాకినాడ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలోని 33 లక్షల మంది నిరు పేదలకు ఇళ్లస్థలాలు అందజేశామని చెప్పారు. గణపవరంలో సుమారు రెండు వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించిన ఘనత దివంగత వైఎస్సార్‌కు, ఆయన తనయుడు వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కిందన్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా ఆయన గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ పమ్మి లక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, నాయకుడు ఇందుకూరి రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధిద్దాం

పెదవేగి : సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిద్దాం.. బాలల హక్కులను పరిరక్షిద్దాం అనే నినాదంతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా బాలలకు అన్ని హక్కులు సాధించే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. పెదవేగి మండలం ఎస్ఎంసీ స్కూల్, కూచింపూడి ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో నాగరాజు, ఎంఈఓ సీహెచ్ బుద్ధవాస్, స్కూల్ ప్రిన్సిపాల్,హెచ్ఎంలు, సెక్రటేరియట్ సిబ్బంది, ఉపాధ్యాయులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు- నేడు పనులను వేగవంతం చేయండి

పెదపాడు: పాఠశాలలో నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని సత్యవోలులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చేపట్టిన నాడు - నేడు పనులను ఆమె బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ సీఎం జగన్ నాడు-నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనులు నాణ్యంగా ఉండాలని ప్రధానోపాధ్యాయురాలు రాధకు సూచించారు. బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక నాయకుడు వైకుంఠపు ధనంజయ్, పాలవలస శ్రీనివాసరావు(పీఎస్ఆర్) పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల సమావేశం

దెందులూరు: గాలాయగూడెంలో వైఎస్సార్ సీపీ స్తూపం ఏర్పాటుకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్టు దెందులూరు మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర అన్నారు. బుధవారం గాలాయగూడెంలో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, నాయకులు పెద్దిశెట్టి బసవయ్య, ఎంపీటీసీ సొంగా విమల కుమారి, వెంకటేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ఏపీకి జగనే ఎందుకు కావాలితో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించి నిర్ణయం తీసుకున్నట్టు సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు అన్నారు.

జాతీయస్థాయి పోటీలకు సురేష్ ఎంపిక

గణపవరం: గణపవరం బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పి.సురష్ జాతీయస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యాడు. కాకినాడ జిల్లా పిఠాపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో సురేష్ విజయం సాధించి ఛత్తీస్‌ఘడ్‌లో త్వరలో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సురేష్‌ను, అతనికి శిక్షణ ఇచ్చిన పీడీ పద్మావతిని పాఠశాల హెచ్ఎం మూర్తి, విద్యాకమిటీ చైర్మన్ కృష్ణంరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు వెల్లమిల్లిలో 'గడపగడపకు'

ఉంగుటూరు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం మధ్యాహ్నం 4 గంటల నుంచి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో మండలంలోని చిన్న వెల్లమిల్లిలో నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్

- అన్ని వర్గాలకు అండగా నిలిచిన వైఎస్సార్ సీపీ
- పెదవేగి ఎంపీపీ తాతా రమ్య



ఉంగుటూరు: చేబ్రోలులో అభివృద్ధి పనుల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు



నిడమర్రు: మండలపర్రులో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న సత్యకుమార్, నాయకులు



భీమడోలు: దుద్దేపూడిలో అభివృద్ధి ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కనకమాల రామయ్య, జెడ్పీటీసీ టి. భవానీ, నాయకులు



పెదవేగి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తాతా రమ్య

పెదవేగి : ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నెరవేర్చి అన్ని వర్గాలకు అండగా నిలిచారని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. జగనన్న ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం పెదవేగి మండలం చక్రాయిగూడెంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పాల్గొన్నారు. ముందుగా స్థానిక సర్పంచ్ సింహాద్రి బేబి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసిన నాయకులు, మహానేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో ముందుగా సంక్షేమ పథకాల ప్రదర్శన ఫ్లెక్సీని ఎంపీపీ, సర్పంచ్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింహాద్రి బేబి, ఈవోఆర్డీ శ్రీనివాస్, ఏపీఎం బట్టు శరత్, మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, ముందూరు సొసైటీ చైర్‌పర్సన్ చెరుకూరి ప్రసాద్, నాయకులు సప్పా మోహనమురళి, బొల్లు లక్ష్మణరావు, బొట్ల రామారావు, ఈడా సూర్యరావు, రాజబోయిన దుర్గారావు, వీరమల్లు చినశ్రీను, సిరిబత్తిన రాంబాబు, కొనకళ్ళ పుల్లంరాజు ఇతర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి దిశానిర్దేశకుడు సీఎం వైఎస్ జగన్

భీమడోలు: రాష్ట్రానికి దిశానిర్దేశకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన మరలా సీఎం అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. దుద్దేపూడి సచివాలయం పరిధిలో బుధవారం దుద్దేపూడి, కోడూరుపాడులో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే నినాదంతో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా దుద్దేపూడి సచివాలయం వద్ద సంక్షేమం , అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన భారీ ఫ్లెక్సీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. దుద్దేపూడి సచివాలయం పరిధిలో రూ.17కోట్ల నిధులు సంక్షేమం, అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్టు నాయకులు తెలిపారు. రెండు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా వచ్చిన లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, దుద్దేపూడి, పూళ్ల సర్పంచులు నీలం శ్రీనివాసరావు, దాయం సుజాత ప్రసాద్, ఎంపీటీసీ పొల్నాటి శ్రీను, గంటా శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పులిచర్ల వెంకట కృష్ణారావు, గ్రామ పార్టీల అధ్యక్షుడు సిద్దాబత్తుల పరమేశ్వరరావు, పులిచర్ల శ్రీనివాస్, నీలపాల గంగాధరరావు, వార్డు సభ్యుడు దాసరి దశకుమార్ పాల్గొన్నారు.

చేబ్రోలు-2 సచివాలయంలో రూ.63 కోట్లతో అభివృద్ధి

ఉంగుటూరు: సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలన్నా, పారదర్శక పరిపాలనకు సీఎం జగన్ ఈ రాష్ట్రానికి అవసరమన్న విషయాన్ని ప్రజలు గుర్తించారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు అన్నారు. బుధవారం చేబ్రోలు సచివాలయం-2 పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మంగరావు మాట్లాడుతూ చేబ్రోలులో రూ.63 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్టు వెల్లడించారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఓటువేసి మరోమారు దీవించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ పి. బాలకృష్ణ, పంచాయతీరాజ్ అధ్యక్షుడు పుప్పాల గోపి,ఎంపీటీసీ సభ్యులు మనసాల నాగమణి, కోఆప్షన్ సభ్యుడు షాజహాన్, సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు కరణం బుజ్జి, నాయకులు, కార్యకర్తలు పాలంఙ్గన్నారు. అభివృద్ధి పనులు వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు.

సీఎంగా మరోసారి జగనన్నకు పట్టం కడదాం

నిడమర్రు: ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఓటర్లు పట్టం కట్టాలని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ అన్నారు. బుధవారం మందలపర్రు గ్రామ సచివాలయం పరిధిలోని మందలపర్రు, గుణపర్రు గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ మందలపర్రు సచివాలయం పరిధిలో నాలుగున్నరేళ్లుగా రూ.15.50 కోట్లు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. దీనికి సంబంధించి వివరాలతో కూడిన సంక్షేమ బోర్డును నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, పార్టీ శ్రేణులు ముదునూరి త్రివేణి, బత్రాజు శివప్రసాద్, ఇందుకురి సూర్యనారాయణ రాజు, గొట్టుముక్కల విశ్వనాథరాజు, రాయుడు రాంబాబు, గుడా సులేమాన్, ధనుకొండ శ్రీను, సీహెచ్ బంగార్రాజు తదితరులున్నారు.

ఉత్సాహంగా గ్రంథాలయ వారోత్సవాలు



పెదవేగి : శాఖ గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు



భీమడోలు: గ్రంథాలయంలో మాట్లాడుతున్న ఎస్సై చావా సురేష్‌కుమార్

పెదవేగి : చిన్నారులు గ్రంథాలయాలకు రావడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని పెదవేగి ఎంఈవో సీహెచ్ బుధవాస్ అన్నారు. పెదవేగిలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథపాలకుడు తోట అరుణ్‌కుమార్, విద్యారులు పాల్గొన్నారు.

ఉంగుటూరు శాఖ గ్రంథాలయంలో..

ఉంగుటూరు: స్థానిక శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు బుధవారం పుస్తక పఠనం, పుస్తక ప్రదర్శన, వక్తృత్వం, వ్యాసరచన, డ్రాయింగు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికృష్ణ, శివయ్య, మోనిక, దేవిక, గ్రంథాలయ పాలకుడు సీహెచ్ గంగాధరరావు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

దెందులూరు: విద్యార్థులు నిరంతరం పత్రికలు, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవాలని పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్ అన్నారు. బుధవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పోతునూరు గ్రంథాలయాధికారి రాంబాబు అధ్యక్షతన గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ గ్రంథాలయ అధికారి బెజవాడ ప్రసాద్, విద్యార్థులు, పఠకులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కృషి చేయాలి

భీమడోలు: డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో యువత భాగస్వామ్యులు కావాలని భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ అన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మాదవ ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, నివారణకు యుత పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల యువతీ యువకులకు వక్తృత్వ పోటీలు, ఉన్నత పాఠశాలల చిన్నారులకు అంత్యాక్షరీ పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై చావా సురేష్‌కుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి తన బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ కేసుల్లో చిక్కిన యువతపై వివిధ సెక్షన్ల కింద కఠిన శిక్షలు విధిస్తారన్నారు. తొలుత గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన చేసారు. వివిధ పాఠశాలలు, కళాశాలల యువతీ యువకులు పాల్గొని నూతనంగా లైబ్రరీకి వచ్చిన పుస్తకాలను ప్రదర్శించారు. పూళ్ల శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను హెచ్ఎం పి.భువనేశ్వరరావు ప్రారంభించారు. గుండుగొలనులో పుస్తక ప్రదర్శనను హెచ్ఎం పాశం పాండురంగారావు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఎక్సైజ్ హెచ్‌సీ జి.మురళీకృష్ణ, గ్రంథపాలకులు కె.శ్రీనివాస్, డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణి, వార్డు సభ్యులు గొటికల మురళీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శశికాంత్, తెలుగు అధ్యాపకులు కాశీశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రంశెట్టి ఏడుకొండలు, అధ్యాపకులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా పథకాల లబ్ధి



అప్పనవీడులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మ పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమానికి రూ. 4.05 లక్షల కోట్లు ఖర్చు చేశారని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడులో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా సంక్షేమ పథకాల లబ్ధిని జమ చేశారని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యనిస్తూ నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగేందుకు మళ్లీ వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలని కోరారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నియోజకవర్గం అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నారని చెప్పారు. అబ్బయ్యచౌదరిని అత్యధిక మెజార్టీతో గెలుపించుకోవాల్సిన అవసరముందన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, స్థానిక సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, ఎంపీటీసీ బుద్ధే రామసీత, అభయాంజనేయస్వామి ఆలయ చైర్మన్ నెర్సు భూషణం, బోడగిరి బిక్షాలు పాల్గొన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు

దెందులూరు: గ్రామస్తులు, రైతులతో పాటు కొల్లేరు మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని డీఎఫ్ఓ కే.రవిశంకర్ అన్నారు. బుధవారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని దోసపాడు, పోతునూరు, కొవ్వలి, మొండుకోడు, లంక గ్రామాల్లోనే కొల్లేరు సరస్సు పరిధిలో పది కిలోమీటర్లలోపు పరిశ్రమలు నిర్మించకూడదనే ప్రస్తుతం చట్టంలో ఉన్న నిబంధనలుపై ప్రజా అభిప్రాయం సేకరించి మార్పులు చేసేందుకు మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులు, కొల్లేరు గ్రామ పెద్దలతో దెందులూరు తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య ఫారెస్ట్ సెక్షన్ అధికారులు బీ.శ్రీధర్, సుజాత ఆధ్వర్యంలో రైతులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రొఫెసర్ డాక్టర్ స్వప్న పర్యావరణ పరిరక్షణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కొల్లేరు అభయారణ్య ప్రతిపాదన ప్రాతిపదికన పర్యావరణ ప్రాంతంపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. కార్యక్రమంలో అటవీ శాఖ బీట్ ఆఫీసర్లు సుబ్బారావు, శ్రీనివాసరావు, రైతులు, ప్రజలు ఉన్నారు.

కొల్లేరు పరిధి పెంపుపై అవగాహన సదస్సు

నిడమర్రు: కొల్లేరు అభయారణ్య పరిధిలో 5వ కాంటూరు నుంచి మరో 10 కిలోమీటర్లు మేర సున్నిత పర్యావరణ పరిధిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందని తహసీల్దారు బి.సాయిరాజు అన్నారు. బుధవారం నిడమర్రు వెలుగు కార్యాలయంలో కొల్లేరు రైతులతో అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు సమావేశమై ప్రభుత్వ ప్రతిపాదనలపై రైతులు, ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. నిడమర్రు మండలంలో 8 గ్రామాలకు సరిహద్దుగా కొల్లేరు విస్తరించి ఉంటే కేవలం రెండు గ్రామాల రైతులనే సమావేశానికి పిలవడంపై కొల్లేరు రైతులు అధికారుల తీరును తప్పు పడుతున్నారు. చిన్న సన్న కారు రైతుల అభిప్రాయాలు తెలుసుకోవాలని వారు కోరుతున్నారు.

జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

ఉంగుటూరు: నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం తల్లిదండ్రుల సమావేశం ప్రిన్సిపాల్ శ్రీనివాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనకు అధ్యాపకులు కృషి చేస్తున్నారని అన్నారు. అధ్యాపకులు కృషికి తోడుగా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రతి రోజు కళాశాలలో స్టడీ అవర్ నిర్వహిస్తున్నామని అన్నారు. సివిక్స్ అధ్యాపకుడు రామచంద్రావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి. వెంకటేశ్వరరావు, జోత్స్న దేవి, ఐయస్ఎన్ రాజు, ఇ. హేమ, ఎరుకునాయుడు, దుర్గయ్య, రమేష్, శ్రీకాంత్ రాంబాబు శ్రీనివాసులు మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులతో గ్రూపు చర్చ నిర్వహించారు.

జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు

- నాడు- నేడు నిధులు రూ.42 లక్షలతో అభివృద్ధి పనులు
- రూ.1.90 లక్షల వ్యయంతో కొత్త భవనానికి ప్రతిపాదనలు



నారాయణపురం మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనం



నాడు- నేడులో తరగతి గదిలో నిర్మించిన నూతన ఫ్లోరింగ్



నూతనంగా నిర్మించిన షెడ్డులో తరగతుల నిర్వహణ



బాలికలకు ప్రత్యేకంగా నిర్మించిన మరుగుదొడ్లు

ఉంగుటూరు: గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సంస్థలు లేని రోజుల్లో పేదరిక నిర్మూలనకు, ప్రజల అభివృద్ధికి మూలం చదువు అని గ్రహించిన మాజీ మంత్రి దివంగత చింతలపాటి మూర్తిరాజు 72 విద్యా సంస్థలను నిర్మించారు. వేలాది మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన నారాయణపురం మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు 1969లో నిర్మించారు. కళాశాల ఎదురుగా ఉన్న విశాలమైన మైదానం క్రీడాభివృద్ధికి దోహదపడుతోంది. అప్పట్లో మూడు అంతస్తుల భవనం నిర్మించినా రెండు అంతస్తుల్లో మాత్రమే తరగతి గదులు నిర్వహించేవారు. ఇదే ప్రాంగణంలో 1971లో అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటైంది. కొంతకాలం పాత భవనాల్లోనే ఇంటర్, డిగ్రీ తరగతులు నిర్వహించేవారు. దాతల సాయం, ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన భవనంలో డిగ్రీ తరగతులు కొనసాగిస్తున్నారు. ఇక్కడ ఇంటర్మీడియట్‌లో చేరిన విద్యార్థి డిగ్రీ వరకూ ఇక్కడే చదువుకునే అవకాశం ఉంది. 1982లో జూనియర్ కళాశాలకు అనుబంధంగా కార్యాలయ నిర్వహణకు, సిబ్బందికి రెండు గదుల భవనం ఉన్నత విద్యాశాఖ నుంచి మంజూరైన నిధులతో నిర్మించారు. జూనియర్ కళాశాల నిర్వహిస్తున్న పాత భవనాలు శిథిలమవడంతో ఆర్‌అండ్‌బీ ఇంజనీరు పరిశీలించి అక్కడ తరగతులు నిర్వహించేందుకు వీలు లేదని 2021లో ధ్రువీకరించారు. దీంతో అభివృద్ధి చేసిన సైకిల్ షెడ్డులో, డిగ్రీ కళాశాల భవనంలో ఇంటర్ తరగతులను షిఫ్ట విధానంలో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం గదులు చాలక జూనియర్ కళాశాల కార్యాలయ నిర్వహణకు కేటాయించిన గదుల్లోనూ ఇంటర్ తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతి గదుల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. 14 గదులతో కొత్త భవన నిర్మాణానికి రూ.1.90 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు.

నాడు- నేడులో అభివృద్ధి పనులు



నాడు-నేడులో మంజూరైన నిధులతో జూనియర్ కళాశాల రెండు గదుల భవనంలో శిథిలమైన ఫ్లోరింగ్ ఆధునీకరించి, సైకిల్ షెడ్డును అభివృద్ధి చేశాం. పాత భవనం శిథిలమవడంతో డిగ్రీ కళాశాల భవనంలో షిఫ్ట విధానంతో తరగతులు నిర్వహిస్తున్నాం. రూ.1.90 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే 14 తరగతి గదులు నిర్మిస్తాం.

– బి.శ్రీనివాసు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్

జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు

జూనియర్ కళాశాల ఆఫీస్ నిర్వహణకు కేటాయించిన భవనం అభివృద్ధి పనులకు రూ.42 లక్షల నిధులు నాడు- నేడు పథకంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ నిధులతో రెండు గదులున్న భవనంలో శిథిలమైన ఫ్లోరింగ్‌ను బాగు చేసి గ్రానైటు వేశారు. సైకిల్ షెడ్డు, కొత్త గేటు నిర్మించారు. విద్యుత్ వైరింగ్ ఆధునీకరించి ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఏర్పాటుచేశారు. నాడు-నేడు నిధుల్లో సుమారు రూ.19 లక్షలు కేటాయించి బాలురకు, బాలికలకు వేర్వేరుగా అత్యాధునికంగా రెండు మరుగుదొడ్లు. వెయ్యి లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు నిర్మించారు.

దిశ యాప్ మహిళలకు వరం

భీమడోలు: దిశ యాప్ మహిళలు, యువతులు, బాలికల పాలిట వరమని భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ అన్నారు. ఎస్పీ మేరి ప్రశాంతి ఆదేశాల మేరకు బుధవారం భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, మహిళా కానిస్టేబుళ్లు గ్రామాల్లో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాలలు, బస్టాండ్లు , రహదారులపై రాకపోకలు సాగించే యువతులు, మహిళల సెల్‌ఫోన్లలో దిశ యాప్‌ను స్వచ్ఛందంగా డౌన్‌లోడ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై చలపతిరావు, పోలీస్ కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.